# నీవు పెద్దవాడవయ్యాక ఏం చేస్తావు?

## మత్తయి 20:17-28; మార్కు 10:32-45; లూకా 18:31-34, పరిశీలన

తన వయస్సు వచ్చిననాటనుండి, నా తండ్రి Dave H. Roper విద్యా బోధకులుగా ఉన్నాడు: వ్యవసాయ వృత్తి నేర్పే అధ్యాపకుడుగా, విజ్ఞానశాస్త్ర అధ్యాపకుడుగా, ప్రిన్సిపాల్‌గా ఆయన పని చేశాడు. బుక్‌స్టోర్ ఓనర్‌గా, వ్యవసాయకుడుగా, మిషినెరిగా, సువార్తికుడుగా కూడా ఆయన పని చేశాడు. నేడు 88 ఏండ్ల ప్రాయంలో న్యూస్ పేపరుకు హాస్య అంకణాలను రాసన్తూ ఉంటాడు. నేను పెద్దవాడనైన తరువాత నేను “ఏం కాబోతున్నాను?” అని తన జీవిత గాధను పేరుపెట్టుకోవాలని కుటుంబ సభ్యులు తమాషాగా అంటుంటారు.

“పెద్దవాడవు కాగా నీవు ఏమి కాబోతావు?” అని ఒక పసివానినడుగు. తనకు ముందుగానే సిద్ధం చేసికొన్న జవాబు ఉన్నట్టు: డాక్టరు, ఎన్జినియర్, పైలట్ వగైరాలో ఎదో ఒకటి చెప్పుతాడు.[1] నేను నిన్ను ఆ ప్రశ్న అడుగగోరుతాను: “నీవు పెద్దవాడవైనప్పుడు ఏమి కాబోతావు?” నీవు భౌతికంగా పెద్దవాడవు కావడాన్ని గూర్చి నేను మాట్లాడటం లేదు. నీవు యింతకు ముందే వృత్తిని ఎన్నుకుని యుండవచ్చు. ఆత్మసంబంధంగా ఎదుగుటను గూర్చి నేను ఆలోచిస్తున్నాను.[2] ఆత్మసంబంధమైన నీ ఆశయాలేవి? రాజ్యములో నీవు ఏమి కావాలని కోరుకుంటున్నావ్?

### ఇద్దరు శిష్యులు

### (మత్తయి 20:17-23; మార్కు 10:32-40; లూకా 18:31-34)

ప్రభువు తన మరణ మార్గంలో ఉన్నారు. శిష్యులను తన చుట్టు గుమికూడగా, ఆయన వారితో యిలా అన్నారు,

> ఆయన తన పండ్రెండుమంది శిష్యులను పిలిచి – ఇదిగో యెరూషలేమునకు వెళ్లుచున్నాము; మనుష్యకుమారుని గూర్చి ప్రవక్తలచేత వ్రాయబడిన మాటలన్నియు నెరవేర్చబడును. ఆయన అన్యజనుల కప్పగింపబడును; వారు ఆయనను అపహసించి, అవమానపరచి, ఆయనమీద ఉమ్మివేసి, ఆయనను కొరడాలతో కొట్టి చంపుదురు; మూడవ దినమున ఆయన మరల లేచునని చెప్పెను (లూకా 18:31–33).

లూకా 18:34ఎ ప్రకారము, “వారు ఈ మాటలలో ఒకటైనను గ్రహింపలేదు.” శిష్యులు ఎందుకు వీటిని గ్రహించలేదంటే, భౌతికమైన రాజ్యం స్థాపించడానికి ప్రభువు

యెరూషలేమునకు వెళ్లుతున్నారని వారు తలంచారు (లూకా 19:11 చూడు). సిలువ మరణం వారి ఏర్పాటులో సరిపోదు.

## స్వార్థమైన అభిలాష

వారు ఎంతగా అపార్థంచేసికొన్నారో అది త్వరలోనే బయటపడింది "జెబెదయ కుమారులైన యాకోబును యోహానును ఆయనయొద్దకు వచ్చి - బోధకుడా, మేము అడుగునదెల్ల నీవు మాకు చేయగోరుచున్నామని" చెప్పారు (మార్కు 10:35). "మీరు కోరినదంతా నేను మీకు చేస్తా"నని క్రీస్తు వారికి చెప్పాలనేది వారి కోరిక. తానేమి కోరబోతున్నాడో చెప్పకుండనే, సహాయం కొరకు ఒకడు నిన్ను అర్థించి యుండవచ్చు.[3]

> విన్నపం: "డావే, నీవు నాకు ఒక ఉపకారం చేస్తావా?"
> జాగ్రత్తయైన ప్రత్యుత్తరం: "ఆ ... ఏమది?"

"నేను మీకేమి చేయ గోరుచున్నారు?" అని ప్రభువు వారిని అడిగారు (మార్కు 10:36). వారు ఏమి అడుగ బోతున్నారో ఆయనకు తెలుసు. కాని వారి స్వార్థపరత్వాన్ని బయట పెట్టడానికి ఆయన వారిని యిలా అడిగారు (యోహాను 6:6తో దీన్ని పోల్చి చూడు). అందుకు వారు –"నీ మహిమయందు నీ కుడివైపున ఒకడును నీ యెడమవైపున ఒకడును కూర్చుండునట్లు మాకు దయచేయుమని చెప్పిరి" (మార్కు 10:37), అంటే, "నీ రాజ్యములో" అని (మత్తయి 20:21).

దీనికి కొంచెం ముందుగా, తన రాజ్యములో, క్రీస్తు తన అపొస్తలులకు పండ్రెండు సింహాసనాలను వాగ్దానం చేశారు (మత్తయి 19:28).[4] ఆ సింహాసనాలలో అతి ముఖ్యమైన వాటికొరకు యాకోబు యోహానులు అడుగుతున్నారు. ఆ పన్నెండు సింహాసనాలలో ప్రధానమైనవి ప్రభువు కుడివైపున ఒకటి, ఆయన యెడమ వైపున ఒకటి అనేది వారి ఆలోచన.[5] ఒకనికి హోం శాఖ, మరొకనికి ఆర్థిక శాఖ అన్నట్టు.[6] ఇంగ్లండుల్లో మనం ఈ వరుసను ప్రధాన మంత్రి, ఛాన్సలర్ అని మార్చాలి.[7]

వారు ఈ విన్నపం ఎందుకు చేశారో మనకు తెలియదు లేక ప్రభువు దాన్ని గౌరవిస్తారని వారు ఎందుకు భావించారోకూడ తెలియదు. ఆ స్థానాలకు వారు బహుగా యోగ్యత పొందినవారని తలంచారేమో: వారి కుటుంబం డబ్బు కలది (మార్కు 1:20). ప్రధాన యాజకునితో వారికి సంబంధమున్నది (యోహాను 18:15). వారు ప్రభువు యొక్క "అంతరంగ బృందం"లోని ముగ్గురికి సంబంధించిన వారని తలంచి యుంటారేమో (మత్తయి 17:1). వారు ప్రభువునకు శరీర సంబంధంగా బంధువులైనందున వారికి పక్షపాతం చూపుతారని వారు తలంచికూడా ఉండ వచ్చు.[8] వారి తలంపుకు హేతువేమైయున్నా, క్రీస్తు తన సిలువను గూర్చి ఆలోచిస్తున్న ఆ సమయంలో వారు కిరీటాలను గూర్చి ఆలోచిస్తున్నారు.

శిష్యుల మొండితనాన్ని తన యౌవన కాలపు సంఘటనతో Dale Hartman ఉదహరించుతున్నాడు. ఒక చెరువుగట్టును బాగుచేయడానికి దానిలోని నీళ్ళన్నింటిని

తోడాలి. ఆ గుంటలో రకరకములైన చేపలున్నాయని Dale విన్నాడు. కనుక అందులోని నీళ్ళన్నింటిని తోడకముందు వలను పట్టాలని అతడు, అతని స్నేహితుడు తీర్మానించారు. ఒక వలను తెచ్చి వారిద్దరు చెరొకవైపు లాగనారంభించారు. వల బరువుకానారంభించింది– Dale లాగలేనంత బరువుగా అది మారిపోయింది. చేపలు దాని అంచులవరకు వచ్చాయి, వారు మరి యొక వైపుకు వెళ్లి, నీటిపైకి వలను లేపినప్పుడు, దానిలో కొన్ని చేపలే ఉన్నాయి; అయితే అది చిన్న తాబేళ్లతో నింపబడింది. వాటిలో ప్రతిదీ దాని శక్తినంతా కూడదీసుకుని ఈదుకుంటూ ఆ గుంటలోని అడుగు భాగానికి వెళ్లడానికి ప్రయత్నిస్తున్నాయి. "ప్రభువైన యేసు సిలువకు పయనిస్తుండగా, ఆయన పన్నెండు తాబేళ్ల చేత చుట్టబడియున్నారు, అవన్నీ వ్యతిరేకమైన దిశగా ఈడ్చుకొని పోతున్నాయి"[9] అని Dale తీర్మానించాడు.

ప్రభువుతో ప్రయాణం చేస్తున్నవారిలో, యాకోబు, యోహానుల తల్లియైన సలోమి ఉంది (మత్తయి 20:20; మత్తయి 27:55, 56; మార్కు 15:40, 41లను చూడు). ఆమె తన కుమారులతో కూడ ప్రభువు నొద్దకు వచ్చి, ఆమె తన మనవిని విన్నవించుకొంది: "–నీ రాజ్యమందు ఈ నా యిద్దరు కుమారులలో ఒకడు నీ కుడివైపునను ఒకడు నీ ఎడమవైపునను కూర్చుండ" సెలవిమ్మని ఆయనతో అనెను (మత్తయి 20:21).[10]

జెబెదయి భార్యను అర్థం చేసికొనడంలో నాకు సమస్యలేదు. నా తల్లి కూడ ఇద్దరు కుమారులున్నదే. చట్టపరంగా, నైతికంగా తన పిల్లలకు సహాయం చేయడానికి నా తల్లి దాదాపు ఏదైనా చేస్తుంది.

క్రీస్తు ప్రభువు సలోమిని గద్దించలేదు. తనకు కుమారులున్నారని గర్వపడింది. వారికి మేలైనది జరగాలని ఆమె కోరుకుంది. రాజ్యం భౌతికమయ్యింది కాదు, ఆత్మసంబంధ మైనదని ఆమెకు తెలియకపోయింది. దాన్నికూడా గ్రహించవచ్చు.[11] అయినా, ఆమె కుమారులు మాత్రం నిరుత్తరులై యున్నారు. మూడు సంవత్సరాలుగా రాత్రింబగళ్లు ప్రభువుచే వారు బోధింపబడుతునే ఉన్నారు, అందువలన ప్రభువు గద్దించినది యాకోబు యోహానులనే (మత్తయి 20:22; మార్కు 10:38).[12]

## తన్ను ఉపేక్షించుకొనడం

మొదటిగా, "మీరేమి అడుగుచున్నారో మీకు తెలియదు" అని క్రీస్తు వారికి తెలియజేశారు (మార్కు 10:38ఎ). అది వారికి ఆశ్చర్యం కలిగించియుండవచ్చు. వారేమి అడుగుతున్నారో వారికి తెలుసునని వారు నిశ్చయంగా అనుకున్నారు: వారు అధికారం కొరకు, శక్తి కొరకు అడుగుతున్నారు. వారు గౌరవం కొరకు, ఘనత కొరకు అడుగుతున్నారు. మర్యాద కొరకు, అంగీకారం కొరకు వారు అడుగుతున్నారు.

ప్రభువు ప్రతిపాదనతో వారు ఆశ్చర్యపోతే, తరువాత ఆయన అడిగిన ప్రశ్న వారిని మరింత ఆశ్చర్యపరచింది: "నేను త్రాగుచున్న గిన్నెలోనిది త్రాగుటయైనను, నేను పొందుచున్న బాప్తిస్మము పొందుటయైనను మీ చేత అగునా?" (మార్కు 10:38బి). పొర్లి పారు ఆనందానికి (కీర్తన 23:5) పాడుచేయు శ్రమానుభవానికిని[13] (యెషయా 51:17); "గిన్నె" పాతనిబంధన గురుతైయుంది. ఇక్కడ అది ప్రభువు పొందబోయే

శ్రమలకు సూచన.[14] ఇక్కడ "బాప్తిస్మం" అనేది "ముంచబడడం" లేక అంతులేని దానికి సూచనయైయుంది.[15] సిలువ శ్రమానుభవమును యిక్కడ ప్రభువు తన మాటలలో సూచించారు. అది అంత తీవ్రంగా ఉంటుంది. "నేను త్రాగు ... నేను పొందు బాప్తి స్మము" తన ఎదుట ఏమి ఉందో దాని గూర్చిన సంపూర్ణమైన గ్రహింపుతో, ఆయన అప్పుడే బాధచే నింపబడ్డారు (లూకా 12:50 చూడు).

రోమా సైన్యంతో[16] – జరుగ బోయే వారు ఊహించే సంఘర్షణను సహించడాన్ని గూర్చి ప్రభువు మాట్లాడుతున్నట్టు వారు తలంచియుండవచ్చు. ధైర్యసాహసాలు లేనివారుగా వారు తమ్మును తాము ఊహించుకున్నవారు కారు.[17] వారి అమాయకత్వంలో ఆత్మ ధైర్యము గలవారై "మా చేత అగుననిరి" (మార్కు 10:39ఎ).[18]

"నేను త్రాగుచున్న గిన్నెలోనిది మీరు త్రాగెదరు: నేను పొందుచున్న బాప్తిస్మము మీరు పొందెదరు" అనే ప్రభువు జవాబులో విచారం వ్యక్తపరచబడియుండవచ్చు (మార్కు 10:39బి). ఈ యిద్దరి కొరకు ఏమి భద్రపరచబడియుందో క్రీస్తుకు తెలుసు: క్రీ.శ. 44లో హేరోదు అగ్రిప్ప చేతిలో యాకోబు ఖడ్గం చేత చంపించబడతాడు (అపో. 12:2), యోహాను పత్మాసు ద్వీపంలో పరవాసిగా చేయబడతాడు (ప్రకటన 1:9).[19]

అటు తరువాత క్రీస్తు వారి మనవిని గూర్చి ప్రత్యేకించి యిలా అన్నారు: "నా కుడివైపునను నా యెడమవైపునను కూర్చుండనిచ్చుట నా వశమున లేదు; నా తండ్రి చేత ఎవరికి సిద్ధపరచబడెనో వారికే అది దొరుకునని చెప్పెను" (మత్తయి 20:23). అలాటి ఘనతను ప్రసాదించడం, తాను భూమిమీదికి వచ్చినప్పుడు ఏది విడిచి పెట్టివచ్చాడో ఆ దైవత్వపు హక్కు అయ్యున్నట్టు క్రీస్తు సూచించారు. (ఫిలిప్పీ. 2:6, 7ను చూడు).[20] మరోవైపు, ఆ స్థలాల్లో ఎవరు కూర్చోవాలో నిర్ణయించేది దేవుడనే వాస్తవాన్ని సందర్భం సూచిస్తుంది. ఒకానొక రకమైన వ్యక్తుల కొరకు – ప్రత్యేకించి యితరులకు పరిచర్య చేసే వ్యక్తుల కొరకు దేవుడు వాటిని సిద్ధపరచాడు (మత్తయి 20:26, 27).[21] ఏదియెలాగున్నా, కథలో మనం ముందుకు దాటిపోతున్నాం.

## పండ్రెండుమంది శిష్యులు

## (మత్తయి 20:24-28; మార్కు 10:41-45)

### సొంత అభిలాష

ప్రభువుకు తమకు మధ్య జరిగిన సంభాషణ తమ మధ్యనే ఉండాలని యాకోబు యోహానులు ఉద్దేశించి యుండవచ్చు. కాని అవి మెల్లగా బహిరంగమయ్యాయి. యాకోబు యోహానులు చేసినది యితర శిష్యులకు తెలియవచ్చినప్పుడు, వారు "ఆ యిద్దరు సహోదరులమీద కోపపడిరి" (మత్తయి 20:24). రాజ్యంలో ఎవరు గొప్పవారనే తగవు ఆ పన్నిద్దరి మధ్య కొనసాగుతునే ఉన్నట్టుంది (మార్కు 9:34; మత్తయి 18:1; లూకా 22:24లను చూడు).

## స్వయం ఉపేక్ష

ప్రభువు శిష్యులను తనయొద్దకు పిలిచి యిట్లనెను: "–అన్య జనులలో అధికారులు వారిమీద ప్రభుత్వము చేయుదురనియు, వారిలో గొప్పవారు వారి మీద అధికారము చేయుదురనియు మీకు తెలియును" (మత్తయి 20:25). లోకపు తీరు అది. లోక సంబంధమైన సంస్థలలో పై అధికారినుండి ఆరంభమై దిగువ అతిచిన్న అధికారి వరకు అంచెలంచలుగా అధికారపు పంపిణి జరుగుతుంది. సమాజంలో ప్రధానమైన వ్యక్తులు అధికారాన్ని చెలామణి చేస్తారు. ప్రభువైన యేసు కాలంలో, చక్రవర్తికి తన సైన్యం ఉండేది, రోమా అధిపతికి తన న్యాయస్థానముండేది, తూర్పు దేశపు అధినేతలకు వారి బానిసలుండేవారు. నేడు, తన క్రింద ఎంత ఎక్కువ మంది పనిచేస్తారో, వారు ప్రాముఖ్యమైన వ్యక్తులుగా గౌరవించబడతారు. "మీలో అలాగుండ కూడదు ..." అని ప్రభువు తన శిష్యులకు తెలిపారు (మత్తయి 20:26ఎ).

"మీలో అలాగుండ కూడదు" అని ప్రభువు పలికినప్పుడు, సంఘ/రాజ్యమునకు నిర్వహణ అవసరం లేదనిగాని, ఆత్మసంబంధమైన నాయకత్వం మనకు అక్కరలేదని గాని ఆయన అనలేదు. నాయకత్వం లేకుండ ఏ నిర్వహణయైనా శక్తివంతంగా పనిచేయలేదు.[22] ప్రతి స్థానిక సంఘానికి యోగ్యతగల పెద్దలుండాలి (తీతు. 1:5). గనుక, యింతకు ప్రభువు చెప్పేదేమంటే, సంఘ/రాజ్యముయొక్క నిర్వాహణ లోకపు నమూనాలో చిత్రీకరించకూడదు.[23] పైగా, ఆత్మ సంబంధమైన నాయకుడుగా ఉండడమనేది శరీరసంబంధమైన నాయకుడనే దాని కంటె బహు వింతైన వ్యత్యాసం గలదై యుంటుంది. "మీలో ఎవడు గొప్పవాడైయుండ గోరునో వాడు మీ దాసుడైయుండవలెను" అని ఆయన అన్నారు (మత్తయి 20:26బి).

"దాసుడు" అనే పదం ప్రభువు బోధల్లో మనకు బహుగా పరిచయమయ్యిందే. గనుక అది మన చెవులకు కఠినంగా వినిపించదు. పొగతో ఆ పదాన్ని శుద్ధీకరించి, అతిశయముతో దాన్ని ధరించునట్టు మెరిసేలా రంగు దానికి కొట్టాం: "అతడు (లేక ఆమె) గొప్ప ప్రభువు సేవకులు" అని అంటాం. "దాసుడు" అనే మాటలో ఏమి గుప్తమైయుందో క్రొత్త నిబంధన యివ్వబడుతున్న కాలంలోని జనులకు తెలుసు. సేవకుడు ఎవడే చేయడానికి యిష్టపడని మురికి పనులు చేసేవాడు. దాసుడు అభినందించ బడనివాడు. దాసుడు ఏ గుర్తింపు పొందడు, బాధ్యతగా తాను చేయవలసినదానికి ఎవడు వందనాలు చెప్పడు (లూకా 17:10). అయినప్పటికి, "మీలో ఎవడు ముఖ్యుడైయుండ గోరునో వాడు మీ పరిచారకుడై యుండవలెను" అని ప్రభువు తేల్చి చెప్పారు.

ప్రభువు ఉపదేశం విప్లవాత్మకమైనదాని కంటే ఏమి తీసిపోదు. సేవచేయించు కొనడాన్ని లోకం హెచ్చించింది; యితరులకు సేవచేయడాన్ని ప్రభువు హెచ్చించారు. "లోకపు ప్రమాణాలను సంపూర్ణంగా త్రిప్పి వేయబడడమే" యిక్కడుంది.[24] "జీవితంలోనికి క్రీస్తు నూతన విలువల ఏర్పాటును తెచ్చారు"[25] "యొకని నొకడు తన కంటె యోగ్యుడని యెంచు" కోవాలని ఆయన మనలను కోరారు (ఫిలిప్పీ. 2:3).

తన శిష్యులు ఈ పాయింటును పట్టుకోలేక పోయినట్టయితే, యింకొక సంగతిని

ఆయన యిలా తెలియజేశారు: "మీలో ఎవడు ముఖ్యుడై యుండగోరునో వాడు మీ దాసుడై (బానిసయై) యుండవలెను" (మత్తయి 20:27). 26వ వచనంలో, క్రీస్తు "పరిచారకుడు" (diakonos) అనే పదాన్ని ఉపయోగించారు; యిప్పుడు ఆయన (doulos) దాసుడు (బానిస) అనే పదాన్ని ఉపయోగించారు. పరిచారకుడంటేనే చెడ్డది; యిక బానిస అంటే అనంతంగా అతిచెడ్డది. బానిస ఆస్తివంటివాడే! బానిసకు ఏ హక్కులు లేవు! (దేవుని బానిసలనే భావనను కష్టపడి అంగీకరించవచ్చు; యితరులకు బానిసలైయుండడంలో ఏ ఉల్లాసముండదు.[26])

క్రీస్తు అపొస్తలులకు వర్తింపు యిది: "నీవు మొదటి వాడవై యుండగొరితివా, ఎవడు మొదటివాడు అనే వాదాన్ని మానివేయి. ఘనతగల స్థానాల కొరకు అడగడం మానుకో. ఒకనినొకడు - మరియు యితరులకును పరిచర్యచేయ నారంభించు." "ఎల్లవేళ్లలా కేవలం నీ గురించే తలంచడం మానుకో. ఇతరుల అవసరతలకొరకు నీ కన్నులు తెరువు, వారికి సహాయం చేయ నారంభించు."

స్వార్థపరత్వం లేకుండుటను గూర్చి ఒక నవయువతి పాఠం విన్న తరువాత,[27] "అయితే తన్నుతాను ఉపేక్షించుకొనడం మానవత్వం కాదు" అని ఒక కార్డుమీద రాసింది. ఆమె రైటే. తన్ను తాను ఉపేక్షించుకొనడం మానవ లక్షణం కాదు; అది దైవికమైన లక్షణం. ప్రభువు తాను చేయ నిష్టపడని దేనిని తన శిష్యులయొద్ద నుండి-మనయొద్ద నుండి-కోరలేదు. గనుక ఆయన యిలా కొనసాగించారు: "ఆలాగే మనుష్య కుమారుడు[28] పరిచారము చేయించు కొనుటకు రాలేదు పరిచారము చేయుటకే ..."(మత్తయి 20:28; లూకా 22:27 చూడు). పరిచారం చేయించుకొనడానికి ప్రభువుకు దైవికమైన హక్కుంది. కాని పరిచర్య చేయాలని దైవికమైన తీర్మానాన్ని ఆయన చేసికొన్నాడు.[29] తరువాత, పేతురు క్రీస్తు ప్రభువు జీవితాన్ని యిలా సంగ్రహము చేశాడు. "ఆయన మేలు చేయుచు" సంచరించారు (అపొ. 10:38). ప్రజలు అవసరతలచే ఆయన ఎల్లప్పుడు తాక బడ్డారు. సహాయపడుటకు ఈయన ఎల్లవేళ్లలా సంసిద్ధంగా ఉన్నారు. ఆయన సహాయం చేయలేనంతగా అలసి పోలేదు, పనులలో నిమగ్నులై యుండలేదు, విరామంలేనివారై యుండలేదు. పరిచర్యచేయడానికి ఆయన ఎల్లప్పుడు సిద్ధంగానే యున్నారు.[30]

అటు తరువాత అత్యంత గొప్పదైన తన పరిచర్యను గూర్చి ప్రభువు పలికారు - యితరుల కొరకు తన ప్రాణమును బలిదానముగా సమర్పించుట: "అనేకులకు ప్రతిగా విమోచనా క్రయధనముగా తన ప్రాణము నిచ్చుటకును వచ్చెనని చెప్పెను" (మత్తయి 20:28బి). తాను భూమి మీదికి ఎందుకు వచ్చారో ఒకటికంటె ఎక్కువ సార్లు ప్రభువు తెలిపారు: "మారుమనస్సు పొందుటకై నేను పాపులను పిలువ వచ్చితిని గాని నీతిమంతులను పిలువరాలేదని వారితో చెప్పెను" (లూకా 5:32; మత్తయి 9:13 చూడు); "నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు వచ్చెను" (లూకా 19:10). మత్తయి 20:28లోని ఉద్దేశపూరితమైన ప్రతిపాదనలో, ఆ ఉద్దేశాన్ని ఆయన ఎలా నెరవేర్చారో తెలియజేశారు: "పరిచర్య చేయుటకును అనేకులకు ప్రతిగా విమోచనా క్రయధనముగా తన ప్రాణము నిచ్చుటకును" ఆయన వచ్చెను.

మనుష్య చౌర్యంలో (అంటే, మనుష్యుల దొంగిలింతలో) విమోచనా క్రయధనమనే

పదం వినిపిస్తుంటుంది: తమచే పట్టబడిన మనిషిని విడిపించక ముందు మనుష్య చోరులు మూల్యాన్ని డిమాండ్ చేస్తారు. “విమోచనా క్రయధనము” అని తర్జుమా చేయబడిన గ్రీకు పదంలో (lutron) అది చేర్చబడింది. అయితే అది అంతకంటె ఎక్కువ సంగతిని సూచిస్తుంది. సెప్టూజంట్‌లో,[31] ఒక బానిసను విడిపించుటకు చెల్లించబడిన మూల్యముగా ఆ పదం సూచింపబడింది. ఒక బందీనిగాని, యుద్ధఖైదీని గాని విడిపించడానికి చెల్లింపబడే మూల్యముగా అది చూపబడింది.[32] “విమోచనకు క్రయధనమియ్యడం” – మూల్యం చెల్లించి విడుదల చేయడం అనే ప్రాథమిక భావంతో దాన్ని సంగ్రహం చేయవచ్చు.[33]

పాపదోషమునుండి మనలను విడిపించుటకు గాను క్రొత్తనిబంధనలో ఈ పదము ప్రయోగింపబడింది. Lutron అనేది మత్తయి 20:28; మార్కు 10:45లో మాత్రమే కన్పిస్తుంది,[34] 1 తిమోతి 2:5, 6తో చేర్చి మిగిలిన లేఖన భాగాలన్నిటిలో మన విమోచనకు సంబంధించి దానికి సంబంధించిన పదాలు ఉపయోగింపబడ్డాయి. “... దేవునికిని నరులకును మధ్యవర్తియు ఒక్కడే; ఆయన క్రీస్తు యేసు ... ఈయన అందరికొరకు విమోచనా క్రయధనముగా తన్నుతాను సమర్పించుకొనెను.”[35]

“అనేకుల కొరకు విమోచనా క్రయధనముగా” అన్న మత్తయి 20:28ని; “అందరికొరకు విమోచనా క్రయధనముగా” అన్న 1 తిమోతి 2:6కు మధ్య సమస్య పెట్టడానికి కొందరు ప్రయత్నించారు. మత్తయి 20:28లో “అనేకులనేది” అందరికొరకు అనేదానికి “హెబ్రీ విధానమైయుంది.”[36] ఆ క్రయధనము దేవునికి చెల్లింపబడిందా, సాతానుకు చెల్లింపబడిందా అనే విషయం మనుష్యులు వివాదించారు. ఆలాటి ఊహలు లేఖన పరిధికి వెలుపల ఉన్నాయి. “నిత్యము మెలుకువగా ఉండుట స్వాతంత్ర్యానికి క్రయధనము.”[37] అన్నప్పుడు ఎవరికి చెల్లించేది? అనే ప్రశ్న ఉత్పన్నం కాదు.

నరులను తిరిగి దేవుని యొద్దకు తెచ్చుటకు క్రీస్తు యేసు మరణించవలసి వచ్చిందనే గొప్ప సత్యం మత్తయి 20:28లో సింపుల్‌గా ప్రకటింపబడింది.[38] పేతురు దీన్ని యిలా అన్నాడు: “... వెండి బంగారములవంటి క్షయవస్తువుల చేత మీరు విమోచింపబడలేదు[39] గాని, నిర్దోషమును నిష్కళంకమునగు గొఱ్ఱెపిల్లవంటి క్రీస్తు రక్తముచేత విమోచింపబడితిరని మీరెరుగుదురు గదా” (1 పేతురు 1:18, 19) “విలువ పెట్టి కొనబడినవారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి” అని పౌలు రాశాడు (1 కొరింథీ. 6:20).

మొదటి వాడైయుండడానికి, ఒకడు పరిచారకుడై యుండాలని ప్రభువు తెలిపారు. ఆయనయే అందరికంటె మొదటివాడు, ఎందుకంటే ఆయన అందరికి మించి పరిచర్య జరిగించారు. క్రీస్తు మన పాపములకొరకు మృతినొందారు (1 కొరింథీ. 15:3)!

## శిష్యులందరు

### సొంత అభిలాష

ముగించడానికి ముందు, ప్రభువువారి పాఠాలను మన జీవితాలకు వర్తింపజేసి

కొందాం. సంఘ/రాజ్యం స్థాపించబడినప్పుడు క్రీస్తు శిష్యుల యొక్క శరీరసంబంధమైన అభ్యుదయేచ్ఛ భూలోకం నుండి శాశ్వతంగా అంతరించియుంటే బాగుండునని నా కోర్కె. అయితే, విషాధకరంగా, "గతించిపోయే లోకంలోని మత సంబంధంకాని గాలిని మనలో అనేకులం ఎంతగా పీల్చుకొంటున్నామంటే, ఈ జీవన యాత్రలో దానిచే అంటుకోకుండ తప్పించుకొనడం కష్టమైపోతుంది."[40] సమాజం యొక్క గురి "మొదటివాడవై యుండ జూడు."[41] స్వార్థపరత్వం స్థానిక సంఘాలను పీడించవచ్చు. కొన్నిసార్లు స్థానిక సంఘాలు విజయము – దాని కొలత అనేది మనస్సులో పడిపోయి, పరిచర్యచేయు క్రైస్తవ స్వభావాన్ని మరచిపోతూ ఉంటాయి. క్రైస్తవ వ్యక్తులుగా, సొంత అభిలాష మనలను తాకవచ్చు. పెద్ద స్థానిక సంఘాలకు ప్రసంగీకులై యుండడం తరచుగా తీవ్ర రూపందాల్చ వచ్చు. పెద్దగా ఉంటే ఆధికారముంటుందని కొందరు దానికొరకు పాకులాడవచ్చు. మనం చేసిన మంచికి గుర్తింపు రాకుంటే మనలో చాల మంది గాయపడతారు. "పరిచారకుడు" అనే పదానికి మనం ముఖస్తుతి నిస్తాం. అంతేగాని పరచారకునికి ఉండవలసిన మానసిక స్థాయి మనం నిజంగానే కోరం–మనం తప్పక "బానిసలమై యుండగోరం."

### స్వయం ఉపేక్ష

ఏదియేమైనా, "... మీలో ఎవడు గొప్పవాడై యుండగోరునో వాడు మీ పరిచారకుడై యుండవలెను; మీలో ఎవడు ముఖ్యుడై యుండగోరునో వాడు మీ దాసుడైయుండ వలెను" అని ప్రభువు యింకను అంటునే ఉన్నారు (మత్తయి 20:26, 27). సింహాసనాలకొరకు యాకోబు యోహానులు తమ వినతిని సమర్పించినప్పుడు, బానిసలుగా ఉండడమనేది వారి మనోభావాలకు బహు విరుద్ధమైయుంది. ఆలాటి స్థానాలు స్వార్థరహితమైన తమ్మును తాము త్యాగం చేసికొన్నవారికి ఉంచబడ్డాయని మత్తయి 20:26, 27 చెప్పుతుందని నా నమ్మకం. యాకోబు, యోహాను, పేతురు, పౌలు వంటి గొప్ప బైబిలు పాత్రలు క్రీస్తు కుడి ఎడమలనున్న సింహాసనాల మీద కూర్చోరేమో, గుర్తింపు లేకుండా, అభినందించబడకుండ, అనామకులుగా సేవచేసిన వారికి లభిస్తాయేమో.

## ముగింపు

నీవు పెద్దవాడవైనప్పుడు ఏమికాబోతావు? మొదటి ప్రశ్న ఏమంటే, "ఆత్మ సంబంధముగా ఎదుగుటకు నీవు ప్రయత్నిస్తున్నావా?" ఆత్మసంబంధమైన శిశువులుగా ఉండడంలో కొందరు సంతృప్తి చెందుతారు (హెబ్రీ. 5:12–14). రెండవ ప్రశ్న ఏమంటే – "పరిచారకుడుగా ఉండ నీవు మనస్సు సిద్ధపరచుకొంటున్నావా?" ప్రభువు ఎలా పరిచారకులో అలాగే మనమందరం పరిచారకులము కావాలనేది సవాలు: ఆయన మనస్సు కలిగియుండడం (ఫిలిప్పీ. 2:5); "ఆయన అడుగుజాడలయందు నడుచు కొనడం" (1 పేతురు 2:21); "ఆయన సారూప్యానికి మార్చబడడం" (రోమా 8:29). "అన్ని విషయములలో క్రీస్తువలె ఉండుటకు ఎదుగునట్లు దేవుడు మనకు సహాయము

చేయును గాక" (ఎఫెసీ. 4:15)![42]

## నోట్సు

"పరిచర్య చేయువారి మిక్కటమైనకొరత," ప్రభువు వారి అతి కఠినమైన ఆజ్ఞలలో ఒకటి, "ఆత్మసంబంధమైన నీ గమ్యాలేమి?" అని ఈ ప్రసంగాన్ని పిలువవచ్చు. "గొప్పతనాన్ని సాధించడం ఎలా?" అంటూ దీన్ని యింకో రూపంలోనికి మల్చవచ్చు. (1) నీవు పరిచారకుడవై యుండాలి; (2) నీవు బానిసవైయుండాలి; (3) నీవు యిచ్చువాడవైయుండాలని Stuart Briscoe తెలిపాడు.[43] Richard Rogers – పరిచారము చేయుట, బానిసవైయుండుట, త్యాగముచేయుట అనే మూడింటిని సూచించాడు.[44] *Improving Your Serve* అని Charles Swindoll's తన పుస్తకంలో అన్నాడు.[45]

"నీ పిల్లలు ఏమి కావాలని కోరుకుంటున్నావ్" అని దీన్ని ప్రసంగించవచ్చు. తాను ఏమి అడుగుతుంది సలోమికి తెలియలేదు. తన పిల్లల బాధకు మరణానికి అడుగుతున్న సంగతి ఆమెకు తెలియక పోయింది. నీ పిల్లలను గూర్చి నీవేమి కలలుకంటున్నావో జాగ్రత్త.

"కొన్ని సార్లు లోపాలు ఎత్తి చూపబడాలి" అని నీవు ప్రసంగించవచ్చు. వ్యతిరేకతను ఎదుర్కొనడం మనలో ఎక్కువ మందికి యిష్టం ఉండదు. అయితే లోపం ఎత్తి చూపబడవలసియుంది. మత్తయి 20లో ప్రభువు దోషాన్ని ఎత్తి చూపారు. (1) రాజు, ఆయన పనిని గూర్చి (17–19 వచనాలు), (2) రాజ్యము దాని స్వభావాన్ని గూర్చి (20–23 వచనాలు), (3) రాజులవలె ఉండడం వారి గొప్పతనం (24–28 వచనాలు).[46]

---

సూచనలు

[1]పిల్లలు ఏమి కావాలని కోరుకుంటున్నారో వారిని అడుగు. [2]క్రొత్తనిబంధన ఆత్మసంబంధమైన ఎదుగుదలను గూర్చి నొక్కిచెప్పుతుంది (ఎఫెసీ. 4:15; 1 పేతురు 2:2; 3:18; 1 కొరింథీ. 14:20; ఎఫెసీ. 4:13). [3]పిల్లలు దీనిని వారు తలిదండ్రుల మీద ఉపయోగిస్తారు. నీకు పరిచయం ఉన్న దాన్ని చెప్పు. [4]మత్తయి 19:28 పై క్లుప్త చర్చను చూడు. [5]వారు అడిగిన దానిని యేసు యిచ్చి ఉన్నట్టయితే. వారు సింహాసనము కొరకు పోట్లాడేవారు. [6]James Burton Coffman, *Commentry on Mark* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1975), 217. 1950లో ఈలాటి పోలికను J. W. Roberts ఉపయోగిస్తుండగా విన్నాను. [7]James Burton Coffman, *Commentary on the Gospel of Matthew* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1968), 312. [8]"క్రీస్తు జీవితం, 1లో" చూడు. [9]Dale Hartman, sermon preached at Eastside church of Christ, Midwest City, Oklahma, 2000. [10]కుమారులే ముందు అడిగారో, తల్లేముందు అడిగిందో తెలియదు. తల్లి ద్వారా యాకోబు యోహానులు ఈ విషయం అడిగియుండవచ్చు కూడా.

[11]క్రీస్తు యొక్కయు ఆయన అపొస్తలుల యొక్కయు అవసరతలు తీర్చుతూ ప్రభువుతో పాటు ఆమెయు యితర స్త్రీలు ప్రయాణం చేస్తుండేవారు (మార్కు 15:40, 41). [12]యాకోబు యోహానులతో తక్కిన శిష్యులు కలవరపరచబడినట్టు వారి తల్లిచే కలవరపరచబడలేదు (మత్తయి 20:24; మార్కు 10:41). [13]సిలువలో క్రీస్తు పాపమునకు శిక్షను భరించెను. [14]"పాత్రను" గూర్చి "క్రీస్తు జీవితం, 6లో" "యూదయాలో నిద్రలేమి, తోటలో" చూడు. [15]గతంలో ప్రభువు ఈ విధానాన్ని ఉపయోగించారు లూకా 12:50. "క్రీస్తు జీవితం, 4ను" చూడు. పాత నిబంధనలో ప్రయోగాన్ని కూడా చూడు (కీర్తన. 42:7; 69:15; 124:4). [16]మెస్సీయ రాజ్యాన్ని స్థాపించిన వెంటనే ద్వేషింపబడిన రోమీయులను ఓడిస్తాడని యూదులు

తలంచుతుండేవారు. [17]వారు "ఉరిమెరుపువారు" (మార్కు 3:17). అయినా, అపాయం కనబడగానే తక్కిన అపొస్తలులతో పాటు వారును పారిపోయినట్టున్నారు. [18]మత్తయి 26:33, 35లో పేతురు మాటలు మనకు గుర్తుకు వస్తున్నాయి. [19]"ప్రకటన, 1," ట్రూత్ ఫర్ టుడే (ఫిబ్రవరి, 1999 చూడు):9. [20]ప్రభువు వదులుకున్న దైవికమైన హక్కుకు మరొక ఉదాహరణ మార్కు 13:32 చూడు.

[21]తాను త్రాగిన గిన్నెలోనిది త్రాగింది, తానుపొందిన బాప్తిస్మం తొలిసారిగా పొందింది. ప్రభువు కుడి ఎడమ వైపులను సిలువ వేయబడిన దొంగలు. [22]ఒక ఉదాహరణతో దీనిని చెప్పు. [23]మత శాఖలు లోకంలోని అధికారాలను పోలి అధికార నియమాలను చేస్తారు. అలాటి నిర్వహణలు లేఖన ఆధారాలు లేనివి. [24]William Barclay, *The Gospel of Matthew*, vol. 2, rev. ed., The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1975), 232. [25]Ibid. [26]దేవుని బానిసయైయుండడాన్ని గూర్చి 1 కొరింథీ. 7:22; మనుష్యులకు బానిసలైయుండడాన్ని గూర్చి 1 కొరింథీ. 9:19 చూడు. [27]Allison Martin, "But, Denying Self is Not Human!" Power for Today (April-June 2001): 42. [28]మత్తయి 20:28లో మనుష్యకుమారుడనే దానియేలు 7, శ్రమపొందు సేవకుడు అని యెషయా 52, 53లోని రెండు ప్రవచనాలు జతచేయబడినట్టు వ్యాఖ్యానకర్తలు అంటారు. [29]D. Stuart Briscoe, *Expository Nuggets from the Gospels* (Grand Rapids, Mich.: Baker Books, 1994), 141. [30]క్రీస్తు జీవితం నుండి సేవకు సంబంధించిన ఉదాహరణలు చెప్పు.

[31]సెప్టూజంట్ పాత నిబంధన యొక్క గ్రీకు తర్జుమా. [32]తన యెద్ద ఎవనినైనా చంపినయెడల వాని ప్రాణ క్రయధనముగా యివ్వబడే డబ్బు (నిర్గమ. 21:29, 30), తొలి చూలులను విమోచించు ధనము (సంఖ్య. 18:15), బానిసయైన బంధువును విడిపించు డబ్బు (లేవీ. 25:51, 52). [33]Geoffrey W. Bromiley, *Theological Dictionary of the New Testament*, abr. (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1985), 545. [34]ఈ పద రూపము రోమా 3:24; ఎఫెసీ. 1:7; హెబ్రీ. 9:12లో కన్పిస్తుంది. [35]మత్తయి 20:28; 1 తిమోతి. 2:6లో పోలికలు కన్పిస్తాయి. మత్తయి 20:28లో lutron anti 1 తిమోతి. 2:6లో antilutron సంయుక్త పదం ఉపయోగింపబడింది. [36]Jack P. Lewis, *The Gospel According to Matthew, Part 1*, The Living Word Commentary Series, ed. Everett Ferguson (Abilene, Tex.: ACU Press, 1976), 81. [37]John Philpot Curran, Dublin, Ireland, 10 July 1790 మీద ఆధారపడి చేయబడిన ఒక ప్రతిపాదన. [38]Barclay, 235. [39]"విమోచింపబడు" అనేది lutron అనే పద కుటుంబానికి సంబంధించినది. [40]Joost De Blank, *Uncomfortable Words* (London: Longmans, Green and Co., 1985), 54.

[41]"నెంబరు ఒకటి"ని స్వయంను సూచించుటకు ఉపయోగిస్తారు. [42]ఈ పాఠమును ప్రసంగముగా ఉపయోగిస్తే ప్రార్థించమని కోరని క్రైస్తవులను ప్రోత్సహించవచ్చు (యాకోబు 5:16). [43]Briscoe, 141. [44]Richard Rogers, *Behold Your King* (*Book of Matthew)* (Lubbock, Tex.: Sunset Study Series, n.d.), 26. [45]Charles R. Swindoll, *Improving Your Serve: The Art of Unselfish Living* (Waco, Tex.: Word Books 1981). [46]This idea was adapted from Alger Fitch, *Preaching Christ* (Joplin, Mo.: College Press, 1992), 113.